డ్రాగన్‌పై..
త్రిశూల వ్యూహం



లేహ్,తొలివెలుగు:ముల్లును ముల్లు తోనే తీయాలంటారు పెద్దలు. భారత సైన్యం ఇప్పుడు అదే చేస్తోంది.గాల్వాన్ లోయ ఘర్షణ సమయంలో చైనా సైనికులు ఇను

పూర్తి కథనం.. https://tolivelugu.com/




తొలి వెలుగు
బుధవారం,
20 అక్టోబర్ 2021
www.tolivelugu.com
హైదరాబాద్
తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)

ఇప్పటికే ఓ డ్రగ్స్ కంపెనీపై ఐటీ దాడుల్లో పట్టుబడిన డబ్బులో.. లెక్క చెప్పనిది 200 కోట్లు, లెక్కలో ఉన్నది రూ.550 కోట్లు అంతా హుజురాబాద్‌కే రెడీ చేసి ఉంటారేమో అని రాష్ట్ర ప్రజలంతా చెవులు కొరుక్కుంటున్నారు.ఇక హుజూరాబాద్ విషయానికి వస్తే కేంద్ర బలగాలు పహారా కాస్తున్నా..వారికి ఇంచార్జీలు లోకల్ పోలీసులే కావడంతో గుట్టుగా పంపిణీ సాగిపోతోందని తెలుస్తోంది.

- ఓటుకు లక్ష కొట్టు..లక్ష ఓట్లు పట్టు!
- గులాబీ బాబా..తారక మంత్రమిదే!
- మాటలతో వినట్లే..ఇక మూటలే!
- ఎర్ర నోట్ల కట్టలతో గులాబీల సిగపట్లు
- ప్రతి మూడు వందల ఓట్లకో ఇంఛార్జీ
- ఇప్పటికే ఓటుకు రూ.10- 20 వేలు ఆఫర్




# ఓటుకు లక్ష?



హుజూరాబాద్,తొలివెలుగు:

హుజూరాబాద్.. ప్రస్తుతం గులాబీ బాస్ దృష్టిలో చాలా చాలా పవర్ ఫుల్ పదమిది.హుజూరాబాద్‌లో గెలిస్తే జీవితం..లేదంటే అంతా గతం.అహంకారంతో నా ముందు ఈటల ఎంత..!అనే పరిస్థితి నుంచి..ఈ ఒక్క గండం గట్టెక్కితే చాలని తెలంగాణలోని అందరు దేవుళ్లను మొక్కుకుంటున్న దయనీయస్థితి.బాస్ సంగతే ఇలా ఉంటే..క్యాడర్ గతి మరోలా ఉంది. సాధారణ ఎన్నికలను మించి సర్వశక్తులొడ్డినా ఓటర్ రూట్ ఏమిటో తెలియక దిక్కులు పాపం గులాబీ పార్టీ దిక్కులు చూస్తోంది. మామూలుగానేమాటలతోనేమాయ చేయగలిగే సారుకు..కోట్ల రూపాయలను మూటలు కట్టి పంపినా ప్రయోజనం లేకుండా పోతోంది. పచ్చ నోట్లు సైతం ఇప్పుడు హుజూరాబాద్‌లో చిత్తుకాగితాలే. నోట్ల కట్టలు పట్టుకుని తిరిగినా ఓటర్లు నేతల మొహం కూడా చూడటం లేదు.డబ్బు..డంపింగ్ యార్డ్‌కు పెద్ద తేడా లేదిప్పుడు అక్కడ.ఐదు నెలల నుంచి సర్కార్ సంక్షేమంలో ముంచెత్తినా కించిత్ మనసు మార్చుకోలేదు హుజూరాబాద్ ఓటర్లు.ఎన్ని చేసినా ఈటల రాజేందర్ పై ఉన్న అభిమానం తగ్గడం లేదు.డబ్బులని వెదజల్లి నేతలను కొనుగోలు చేయగలిగారు కానీ..ఓటర్‌ని మాత్రం ఎలా తమ వైపునకు తిప్పుకోలేక చతికిలపడుతున్నారు.వందలు,వేలతో మనసు మార్చలేమని తెలిసి..ఇక తెగించేస్తున్నారు.రూ. లక్ష ఇచ్చయినా సరే..లక్ష్యాన్ని చేరాలని

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## మోహన్ బాబుపై కేసు

భద్రాద్రి, తొలివెలుగు:



సీనియర్ నటుడు మంచు మోహన్ బాబు పై కేసు నమోదు అయింది. గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారు.మాఎన్నికల సమయం లో మోహన్ బాబు మాట్లాడుతూ..ఎందుకు ఈ గొడవ..ఏమిటి గొడవ అన్‌ఎడ్యుకేటెడ్ పర్సన్స్,ఎవ్రీబడీ ఈజ్ అబ్జర్వ్ం గ్గొర్రెలు మేపుకునేవాడి దగ్గర కూడా సెల్ ఫోన్‌లు ఉన్నాయి.అందరూ చూస్తున్నారు అంటూ మోహన్ బాబు అన్నారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## కేంద్ర బలగాలు ప్లీజ్

విజయవాడ,తొలివెలుగు:



ఏపీ వ్యాప్తంగా వైసీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడడంపై మాజీ సీఎం చంద్రబాబు మండి పడ్డారు. కేంద్ర హోంశాఖ అధికారులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిని వివరించి కేంద్ర బలగాల సాయం కోరారు.ఈ మేరకు బలగాలు పంపేందుకు కేంద్ర హోంశాఖ సానుకూలంగా స్పందించినట్లు చెబుతున్నాయి టీడీపీ వర్గాలు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ఈటల..జానా కంటే గ్రేటా?

హైదరాబాద్,తొలివెలుగు:



హుజూరాబాద్ ఉప ఎన్నికపై ఎట్టకేలకు నోరు విప్పారు టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటీఆర్. ఇన్నాళ్లు మాట్లాడాలో, వద్దో తెలియక తికమకపడ్డ ఆయన.. తాజాగా మీడియా చిట్చాట్లో తన అభిప్రాయాలని వెల్లడించారు. హుజురాబాద్ కచ్చితం గా చిన్న ఎన్నికనేనని అన్నకేటీఆర్..తాను హుజురాబాద్ ప్రచారానికి వెళ్లడం లేదని స్పష్టం చేశారు. దుబ్బాక,నాగార్జున సాగర్ కు కూడా వెళ్లలేదని గుర్తు చేశారు.సీఎం ప్రచారం కూడా ఇంకా ఖరారుకాలేదని తెలిపారు. హుజూరాబాద్లో వందశాతం విజయం సాధిస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. నాగార్జున సాగర్లో జానారెడ్డినే ఓడించామని.. ఈటల రాజేందర్ అంతకన్నా పెద్ద లీడరా అని ప్రశ్నించారు. ఈటల, రేవంత్ కుమ్మక్కయ్యారని ఆరోపించారు.అటు..బీజేపీని ఈటల, ఈటల బీజేపీని సొంతం చేసుకోవడం లేదని అభిప్రాయపడ్డారు. రేవంత్,

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## అవన్నీ..బచ్చా మాటలు

హైదరాబాద్,తొలివెలుగు:



హుజూరాబాద్‌లో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని మంత్రి కేటీఆర్ చేసిన కామెంట్స్ కు దీటైన కౌంటర్స్ ఇచ్చారు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి.నిరుద్యోగి నిరోషా పై దాడికి సంబంధించి ఈసీని కలిసిఫిర్యాదు చేశారాయన. చిల్లర గాళ్ల గురించి మాట్లాడి టైం వేస్ట్ చేసుకోనన్నారు రేవంత్.దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.అంతేగాని..పిచ్చి మాటలు వద్దని మండిపడ్డారు. రాజకీయాల్లో కేటీఆర్ తనకేంటే బచ్చా అన్న ఆయన.. దమ్ముంటే నవంబర్ 15 లోపు చర్చకు రావాలన్నారు. ప్రపంచంలోనే హుజూరాబాద్ అత్యంత ఖరీదైన ఎన్నిక అన్న రేవంత్.. హరీష్, రాజేందర్ ఇద్దరూ తోడుదొంగలేనని బాంబ్ పేల్చారు.ఈ ఉపఎన్నిక దొంగ,గజదొంగల మధ్య జరుగుతోందని ఆరోపించారు. ఒక పార్టీ రూ.200 కోట్లు ఖర్చు పెడుతుంటే..ఇంకొకటి రూ.400 కోట్లు గుమ్మరిస్తోందని విమర్శించారు.రెండు పార్టీలు పోటాపోటీగా

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## తిరుమల తరహాలో..





యాదాద్రి, తొలివెలుగు:

యాదాద్రి ఆలయ పున:ప్రారంభ ముహూర్త తేదీ ఖరారు అయింది. యాదాద్రిలో పర్యటించిన సీఎం కేసీఆర్ మహూర్త తేదీని ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 28న మహాకుంభ సంప్రోక్షణ ఉంటుందని తెలిపారు. అంత కంటే ముందే మహాసుదర్శన యాగం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆలయం విమాన గోపురాన్ని తిరుమల తరహాలో బంగారు తాపడం చేయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనికోసం 125 కిలోల బంగారం అవసరం ఉంటుందని చెప్పారు. తొలి విరాళంగా తమ కుటుంబం తరఫున కిలో 16 తులాల బంగారం ఇస్తున్నామన్నారు కేసీఆర్.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

సైన్యం చస్తుంటే..
## క్రికెటా!

హైదరాబాద్,తొలివెలుగు: ప్రధాని మోడీపైఎంఐఎం అధినేత ఎంపీ అసదుద్దీన్ విమర్శల వర్షం కురిపించారు.లఢక్‌లో చైనా సైన్యం వచ్చి చేరినా నోరెత్తడం లేదనివిమర్శించారు.హాట్‌స్ప్రింగ్స్, అరుణాచల్ ప్రదేశ్‌లోకి చైనా బలగాలు అడుగుపెట్టినా అడ్డుకోలేక పోయారని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద దాడుల్లో 9 మంది భారత సైనికులు ఓ వైపు ప్రాణాలు కోల్పోతే..మరోవైపు అక్టోబర్ 24న టీ-20 వరల్డ్‌కప్‌లో ఇండియా- పాకిస్థాన్‌తో మ్యాచ్ ఎలా ఆడుతుందని అసదుద్దీన్ నిలదీశారు.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# హిడ్మా.. వచ్చేశాడా..?

ఆ మోస్ట్ వాంటెడ్
తెలంగాణలో..!
సోషల్ మీడియా
ప్రచారంలో నిజమెంత..?
ఏజెన్సీని జల్లెడ
పడుతున్నపోలీసులు
అసలు.. ఎవరీ హిడ్మా..?





విశాఖపట్నం, తొలివెలుగు: హిడ్మా..ఐదు రాష్ట్రాల పోలీసులకు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు. అత్యంత యంగెస్ట్ సెంట్రల్ కమిటీ సభ్యుడు. 2010లో దంతెవాడలో 76 మంది పోలీసులపై కాల్పులు జరిపిన కేసులో కీలక సూత్రధారి. 2013లోధర్బావాలిలో కాంగ్రెస్ నాయకుల కాన్వాయిపై దాడిచేసి27మందినిహత్యచేశాడు. బీజాపూర్ ఎటాక్‌లో 22 మంది జవాన్లను చంపేశాడు. 40 ఏళ్ల హిడ్మా ఐఈడీ బాంబులు అమర్చి పేల్చడంలో దిట్ట.వందల సంఖ్యలో మావోయిస్టులు ఒకేసారి కాల్పులు జరిపేలా ప్లాన్స్ వేయడంలో ఆరితేరిన వ్యక్తి.ఇప్పటిదాకా అతడి ప్లాన్ చేసిన ఒక్క ఎటాక్ కూడా ఫెయిల్ కాలేదంటే అర్థం చేసుకోండి. మరి..అలాంటి హిడ్మా తెలంగాణలోకి ఎంట్రీ ఇచ్చాడని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.ఇందులో నిజమెంతో తెలియదుగానీ..పోలీసులు మాత్రం ఏజెన్సీని జల్లెడ పడుతున్నారు.

**హిడ్మా వస్తే ఎలా ఉంటుంది..?**

దండకారణ్యం నుంచే ప్రత్యర్థుల కదలికలను అంచనాలు వేస్తాడు హిడ్మా.ఎలా చేస్తే పోలీసు బలగాలుఅనుకున్న ఏరియాకు వస్తారో.. పక్కాగా ఎర వేస్తాడు.రోడ్లను తవ్వేసి దారిని డైవర్ట్

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## టీడీపీ ఆఫీసులపై దాడి



మంగళగిరి,తొలివెలుగు:వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు.ఏపీలో టీడీపీ ఆఫీసులపై దాడులకు తెగబడ్డారు.టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ ఇంట్లోకి చొరబడి విధ్వంసం సృష్టించారు.మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి కర్రలతో గుంపుగా వచ్చిన వైసీపీ కార్యకర్తలు అక్కడి ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు.అలాగే విజయవాడ, విశాఖ ఆఫీసులపైనా దాడులు జరిగాయి.

పూర్తి కథనం.. https://tolivelugu.com/

## ఆకాశం నుంచి.. అనంతలోకాలకు!

జెరూసలెం,తొలివెలుగు: ఇజ్రాయిల్‌లో హాట్ ఎయిర్ బెలూన్ విహార యాత్ర..విషాదానికి దారి తీసింది.ఆకాశంలో ఎగురుతున్న సమయంలో ఉన్నట్టుండి హాట్‌ఎయిర్ బెలూన్ బుట్ట నుంచి ఓ వ్యక్తి వేలాడుతూ.. జారిపడ్డాడు.దాదాపు 100 మీటర్ల (330 అడుగులు) ఎత్తు నుంచి

పూర్తి కథనం.. https://tolivelugu.com/

# కోవాగ్జిన్ కష్టాలు.. కోట్లలో నష్టాలు

- కోవాగ్జిన్‌పై డొలెందుకు..!
- ఒకే చెప్పని ప్రపంచ ఆరోగ్య సంస్థ
- అంతర్జాతీయ ప్రయాణాల్లో గందరగోళం
- టికెట్స్ క్యాన్సిల్‌తో కోట్లలో నష్టం







ఢిల్లీ,తొలివెలుగు:

కోవాగ్జిన్..ఇప్పుడు అంతర్జాతీయ ప్రయాణీకుల గుండెల్లో దడ పుట్టిస్తోంది.అన్నిఏర్పాట్లు చేసుకుని లక్షలు ఖర్చు పెట్టి తీరా విమానాశ్రయాలకు వెళ్లాక..టికెట్స్‌రద్దు చేసుకునితిరిగి రావాల్సి వస్తోంది.దీంతో ఇటు ప్రయాణికులు,అటు విమానయాన సంస్థలు ప్రతిరోజూ కోట్లలో నష్టపోవాల్సి వస్తోంది.ఇక విదేశాల్లో వ్యాపార ప్రయోజనాల కోసం వెళ్లాల్సిన వాళ్లకు అదో రకం నష్టం. కరోనా కట్టడి కోసం మొదట్లో కోవాగ్జిన్,కోవీషీల్డ్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ..మాత్రం కోవాగ్జిన్‌కు పర్మిషన్ ఇవ్వలేదు.వ్యాక్సిన్‌కు సంబంధించి సాంకేతికపరమైన అంశాలపై భారత్ బయోటెక్ నుంచి కొన్ని సమాధానాలను ఆశిస్తోంది. కేంద్రం అనుమతి ఇవ్వడంతో టీకా వచ్చిన కొత్తల్లో జోరుగా కోవాగ్జిన్ పంపిణీ జరిగింది.కోట్ల మంది దీన్నితీసుకున్నారు. కానీ..ప్రపంచ ఆరోగ్య సంస్థ ఓకే చెప్పక పోవడంతో పలు దేశాలు కోవాగ్జిన్ పై ఆంక్షలు విధించాయి.టీకా తీసుకున్న వారిని తమ దేశానికి అనుమతించడం లేదు. దీనివల్ల ఇటు ప్రజలు,అటు విమానయాన సంస్థలు తీవ్రంగా నష్టపోతున్నాయి. వ్యాపారస్థులు,విద్యార్థులు ఎటూ వెళ్లలేని పరిస్థితి.ఫలితంగా కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# పెద్దదొంగ.. చిన్నదొంగ

హుజూరాబాద్,తొలివెలుగు:



హుజూరాబాద్ ఉప ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ నేతలు దూకుడు పెంచారు. బీజేపీ, టీఆర్ఎస్‌లపై ఘాటైన విమర్శలతో విరుచుకు పడుతున్నారు.హుజూరాబాద్ రూరల్ మండలం కనుకలగిద్ద గ్రామం లో ఎన్నికల ప్రచారం నిర్వహించినభట్టి..కేసీఆర్,ఈటలపై నిప్పులు చెరిగారు. కేసీఆర్‌ను పెద్దదొంగ..ఈటలను చిన్నదొంగగా అభివర్ణించిన ఆయన.. ఇద్దరికీ గట్టి బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. తెలంగాణ వనరులు దోచుకున్న దొంగలు ఒకవైపు..సామాజిక సమతుల్యత కోసం రాష్ట్రాన్ని ప్రసాదించిన కాంగ్రెస్ మరోవైపు ఉన్నాయని చెప్పిన భట్టి,ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఖాకీలా.. గూండాలా!

యాదాద్రి,తొలివెలుగు:



యాదాద్రి పోలీసుల అత్యుత్సాహం ఓ దివ్యాం గుడి ప్రాణాలు తీసింది.ఆలయ భద్రతను పర్యవేక్షించే విధుల్లో ఉండి..వీధి రౌడీల్లా ప్రవర్తించారు.దర్శనం కోసం వచ్చిన ఓ దివ్యాం గుడిపై అకారణంగా దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడి, ప్రాణాలు విడిచాడు.మహబూబ్‌నగర్‌లో కేసీఆర్ ఎకో పార్క్‌లో పనిచేసే కార్తీక్‌గౌడ్(32) దంపతులకు ఇటీవల కూతురు జన్మించింది. ఆ ఆనందంలో ఆదివారం యాదగిరిగుట్టకు వెళ్లి తలనీలాలు సమర్పించుకుని..ఆ తర్వాత స్వామి దర్శనం కోసం వెళ్లాడు.అర్ధరాత్రి వేళ వచ్చాడనే కారణంతో..అక్కడే విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది అతన్ని చితకబాదారు.తన వివరాలు చెబుతున్నా పట్టించుకోకుండా దాడి చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# క్షణం ఆలస్యమైతే..!

ముంబై,తొలివెలుగు:

ముంబై కల్యాణ్ రైల్వే స్టేషన్‌లో నిండు గర్భిణి ప్రాణాలను కాపాడేందుకు ఒక రైల్వే కానిస్టేబుల్ పెద్ద సాహసమే చేశాడు.రైలు నుంచి కిందకు దిగేందుకు ప్రయత్నిస్తుండగా ఆ గర్భిణి జారిపడిపోయింది. ఒక్క క్షణం ఆలస్యమైతే ఆమె రైలు బోగి, ప్లాట్ ఫాం మధ్యలో ఇరుక్కుపోయేది.కానీ అక్కడ ఉన్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ అత్యంత చాకచక్యంగా వ్యవహరించాడు. ఆమెను వెంటనే ప్లాట్‌ఫాం మీదకు లాగాడు. దీంతో ఆమె సురక్షితంగా బయటపడింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# హత్య కేసులో కొత్త ట్విస్ట్

హైదరాబాద్, తొలివెలుగు:

ఎన్ఆర్ఐ చిగురుపాటి జయరాం హత్య కేసులో నిందితులు తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. గవర్నమెంట్ హోపీపీని నిందితుడు రాకేష్ రెడ్డి అనుచరులు అక్బర్ అలీ,గుప్త,శ్రీనివాస్ లు బెదిరించారు.ఈ తతంగం మొత్తం చంచల్‌గూడ జైలు నుండి రాకేష్ రెడ్డి నడిపిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ కేసుల్లో తమకు అనుకూలంగా వ్యవహరించాలంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాకేష్ రెడ్డి తన అనుచరుల సహాయంతో బెదిరించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# మా సభ్యులంతా జోకర్లు

హైదరాబాద్,తొలివెలుగు:



ఆర్జీవీ.. నిత్యం ఏదో ఒక విషయంపై ట్వీట్ చేస్తూ వార్తల్లో నిలుస్తూ ఉంటారు. రాంగోపాల్ వర్మతాజాగా మా ఎన్నికల పై స్పందించారు. మాఎన్నికలకు ముందునుంచీ..అయ్యాక కూడా జరుగుతున్న గొడవలపై వర్మ తనదైన స్టైల్లో కామెంట్ చేశారు.మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఓ సర్కస్ అని, అందులో ఉండే సభ్యులంతా జోకర్లు అంటూ పేర్కొన్నాడు. వర్మ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# నువ్వు రింగ్ మాస్టర్!

హైదరాబాద్,తొలివెలుగు: మా వివాదంపై రామ్ గోపాల్ వర్మ స్పందిస్తూ..మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఓ సర్కస్ అని,అందులో ఉండే సభ్యులంతా జోకర్లు అంటూ పేర్కొన్నాడు.దీనిపై వర్మకు కౌంటర్ ఇచ్చాడు మంచు మనోజ్.మా ఒక సర్కస్ అయితే..మీరు రింగ్ మాస్టర్ సర్ అంటూ ట్వీట్ చేశాడు.మరి మనోజ్ ట్వీట్‌కి వర్మ ఎలాంటి కౌంటర్ ఇస్తాడో చూడాలి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఆడవాళ్లకు.. 40శాతం





**యూపీలో కాంగ్రెస్ దూకుడు**
**జోష్ మీదున్న ప్రియాంక**
**అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేద్దాం**

లక్నో,తొలివెలుగు:

ఇంకొన్నినెలల్లో ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలు జరగనున్నాయి.ప్రధాన పార్టీలన్నీ ఇప్పటినుంచే పావులు కదుపుతున్నాయి. మరోసారి అధికారం చేపట్టాలని బీజేపీ.. ఎలాగైనా పాగా వేయాలని కాంగ్రెస్.. పరువు నిలుపుకోవాలని ఎస్పీ, బీఎస్పీతీవ్రప్రయత్నాల్లో ఉన్నాయి. ఓటర్లను ఆకట్టుకునేందుకు అనేక వ్యూహాలు పన్నుతున్నాయి.ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది.ఈసారి తమ పార్టీ తరఫున 40 శాతం సీట్లను మహిళలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ప్రియాంక. మహిళలు మరో అడుగు ముందుకు వేయాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు ప్రియాంక.లఖింపూర్ ఖేరీ ఘటన సమయంలోతనను నిర్బంధించిన మహిళా పోలీసుల కోసం కూడా తాము ఆలోచిస్తున్నామని చెప్పారు. విద్వేష రాజకీయాలను మహిళలుమాత్రమే అంతం చేయగలరన్నఆమె..తనతో కలిసి పోరాడేందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.యూపీలో మహిళలపై అనేక అఘాయిత్యాలు జరుగు తున్నాయి.ఈ నేపథ్యంలోనే మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ సీట్లను కేటాయిస్తోంది కాంగ్రెస్.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# నా దుస్తులతో..మీకేంటి పని?

హైదరాబాద్, తొలివెలుగు:

నా డ్రెస్సింగ్ స్టైల్ గురించి కొందరు కామెంట్ చేస్తున్నారు.సినిమాల్లో ఇంతకన్నా దారుణంగా బట్టలు వేసుకుంటున్నవారి గురించి మాట్లాడకుండా నన్నేఎందుకు టార్గెట్ చేస్తున్నారంటూ యాంకర్,నటి అనసూయ మండిపడ్డారు. పెద్దరికం అంటే వయసుతో వచ్చేది కాదు, అనుభవంతో వచ్చేదంటూ సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావును ఉద్దేశించి అన్నారు.అనుభవమున్నవ్యక్తి ఇలానీచంగా తనను కించపరుస్తూ మాట్లాడటం మంచి పద్ధతి కాదు. అంతటి అనుభవమున్న వ్యక్తి మహిళలను కించపరుస్తూ మాట్లాడు తున్నా ప్రజలెవరూ పట్టించుకోకపోవటం బాధాకరం అన్నారు అన సూయ. ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ అనసూయ మంచి డ్యాన్సరే కాక మంచి నటి అని, అయితే ఆమె వేసుకునే బట్టలు మాత్రం తనకు నచ్చవని కామెంట్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# అమ్మఒడి ప్రకంపనలు

విజయవాడ, తొలివెలుగు:

అమ్మఒడి పథకం విషయంలో ఏపీ ప్రభుత్వం విమర్శల పాలవుతోంది. జనవరిలో ఇవ్వాల్సిన అమ్మఒడి డబ్బులను జూన్‌కి వాయిదా వేయటంపై విపక్ష టీడీపీ విమర్శల దాడి కొనసాగిస్తోంది.ఏ పథకాన్నైనా ప్రజలకు ఊరించి ఉసూరు మనిపించడం జగన్ రెడ్డికే సాధ్యమని సెటైర్లు వేస్తోంది. తాజాగా ఈ ఇష్యూపై మాజీ మంత్రి దేవినేని ఉమ స్పందించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఏపీని చూస్తుంటే..బాధేస్తోంది!

విజయవాడ, తొలివెలుగు:

ఏపీ ప్రభుత్వ తీరుపై మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణారావు తనదైన శైలిలో నిప్పులు చెరిగారు.ఏపీ ఆర్థిక పరిస్థితి చూస్తుంటే చాలా బాధేస్తోందన్నారు.ఉద్యోగులకు జీతాలు,పెన్షన్లు అన్నీఆలస్యంగా వస్తున్నాయన్నారు.ప్రభుత్వాస్పత్రుల్లో పరికరాలు కూడా లేవని అన్నారు. విశాఖలోని భూములు కూడా తాకట్టు పెట్టే పరిస్థితి నెలకొందని అన్నారు.ఇలాంటి ఘటనలు రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితికి నిదర్శనమన్నారు. రాష్ట్రానికి సామర్థ్యం ఉన్ననాయకుడు లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కనిపిస్తే కబ్జానే!

విశాఖ,తొలివెలుగు:ఏపీలో అధికార,ప్రతిపక్షంతో సంబంధం లేకుండా కొందరు చోటా నాయకుల ఇష్టారాజ్యం నడుస్తోంది.ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేస్తున్నారు.తాజాగా విశాఖ గాజువాక టిడిపి కార్పొరేటర్ భూబాగోతం వెలుగులోకి వచ్చింది.ప్రభుత్వ స్థలానికి నకిలీ పత్రాలు సృష్టించి కబ్జాకు పాల్పడ్డాడు గంధం శ్రీనివాస్ రావు అనే లీడర్.అంతే కాకుండా ఆ స్థలంలో అక్రమ నిర్మాణాన్ని చేపట్టారు. ఇదే విషయమై స్థానిక వైసీపీ నాయకుడు దొడ్డి రమణ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# దొంగా పోలీస్..దోస్తులయ్యారు

అమరావతి, తొలివెలుగు:

ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందన్నారు మాజీ మంత్రి జవహర్.పాలకులు అక్రమార్జనకు కేరాఫ్ అడ్రస్‌గా మారారని విమర్శించారు.రాష్ట్రంలో నాటు సారా ఏరులై పారు తోందని.. ప్రజల ప్రాణాలు గాలిలో దీపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.గంజాయి అని ఇంటర్ నెట్‌లో టైప్ చేస్తే ఏపీ కనపడుతోందని సెటైర్లు వేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఆంధ్ర కాదు.. అదానీప్రదేశ్!

తూర్పుగోదావరి, తొలివెలుగు:

మోడీ,అమిత్‌షా చేతిలో జగన్ కీలు బొమ్మగా మారారన్నారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ. పోలవరంపై కేంద్రంతో మాట్లాడే ధైర్యం సీఎంకు ఉందా అని సవాల్ విసిరారు.పోలవరం కోసం రూ.55 వేల కోట్లు ఇవ్వటానికి కేంద్రం అంగీకరించటం లేదన్నఆయన.. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నోరు విప్పాలన్నారు.రాబోయే రోజుల్లో ఏపీ అదానీప్రదేశ్‌గా మార బోతోందని జోస్యం చెప్పారు.ఏపీలో ఆర్థికాభివృద్ధి ఏమాత్రం బాగోలేదని ఆవేదన వ్యక్తం చేశారు రామకృష్ణ.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఇది తుగ్లక్ పాలన కాదా!

విజయవాడ, తొలివెలుగు:

ఆంధ్రప్రదేశ్‌లో కరెంటు వాడినా, వాడకున్నాఛార్జీల బాదుడే బాదుడు.ట్రూ అప్ ఛార్జీలు అంటే ఏమో అనుకున్నాం.ట్రూత్ ఏంటంటే కరెంట్ వాడకపోతే బాదే బాదుడు నభూతో నభవిష్యత్ అన్నట్లుగా ఉందని బీజేపీ సీనియర్ నేత లంకా దినకర్ అన్నారు. రాష్ట్రంలో ఒక ఇంటికి గత నెల 71 యూనిట్లకు రూ.243 బిల్లు వచ్చింది.అదే ఈనెల 0 యూనిట్ల వినియోగానికి రూ.303 బిల్లు వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో జుట్టు ఉన్నా,గుండు కొట్టించుకున్నా పన్నే పన్ను. ప్రజలకు తుగ్లక్ పాలన గుర్తుకొస్తోందని ఎద్దేవ చేశారు.

# మళ్లీ పెరిగి.. బం"గారాలు"

హైదరాబాద్, తొలివెలుగు:

గత కొన్నిరోజులుగా హెచ్చుతగ్గులతో ఉన్నబంగారం ధరలు..తాజా పెరిగాయి.హైదరాబాద్ బులియన్ మార్కెట్ ధరల ప్రకారం...22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 110 పెరిగి రూ.44,300 కి చేరింది.మరోవైపు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.120 పెరిగి రూ.48, 330 కి చేరింది. అలాగే వెండి ధరలు కూడా హొపెరిగాయి.కిలో వెండి ధర రూ.100 పెరిగి రూ. 67,500 వద్దకు చేరుకుంది.